వ్యాసరచన పోటీలు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 23 : పోలీస్ జెండా దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎస్పీ నరేశ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థులు, పోలీసులు, రిటైర్డ్ హెచ్ఎంలు, రచయితలు, కవులు, సామాజిక కార్యకర్తలు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తిగలవారు https:// forms.gle/iNv6Y5mSJjW8W1Uj7 వెబ్ సైట్‌లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. వ్యాసాన్ని 500 పదాలకు మించకుండా కాగితంపై రాసి, వాటిని ఇమేజ్ లేదా పీడీఎఫ్ ఫార్మాట్లో 27వ తేదీలోగా అప్‌లోడ్ చేయాలని వివరించారు.

పీజీఈజీపీపై అవగాహన

ములుగురూరల్, అక్టోబర్23 : ములుగులోని సంక్షేమ భవన్‌లో బుధవారం ప్రధాన మంత్రి ఉపాధి కల్పన(పీజీఈజీపీ) కార్యక్రమంపై అధికారులు అవగాహన కల్పించారు. వివిధ మండలాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, నిరుద్యోగులు, యువకులు, ఎస్‌హెచ్‌జీలు పాల్గొనగా గ్రామ పరిశ్రమల కమిషన్ కార్యాలయం నుంచి అశీష్ కుమార్, వినయ్ బిట్ల పాల్గొని పథకం గురించి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 35 శాతం, అర్బన్‌లో 25 శాతం వరకు సబ్సిడీ పొందవచ్చని తెలిపారు.

డాక్టర్‌ను దూషించిన నలుగురిపై కేసు

కాటారం, అక్టోబర్ 23 : వైద్య సిబ్బందిని ధూషించిన ఘటనలో కాటారానికి చెందిన రామిళ్ల కిరణ్, ఉప్పు సంతోష్, దుర్గారావు, రాజవర్ధన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అభినవ్ బుధవారం తెలిపారు. ఈ నెల 20 రాత్రి ఈ నలుగురు కాటారం పీహెచ్‌సీకి వెళ్లి సిబ్బందిని దగ్గు మందు అడిగి తీసుకున్నారు. అయినా అక్కడి నుంచి వెళ్లకుండా మద్యం మత్తులో సిబ్బందితో పాటు డ్యూటీ డాక్టర్ మౌనికను దూషించారు. డాక్టర్ ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్న కాటారం పీహెచ్‌సీ డాక్టర్ మౌనికపై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు చేసినట్లు బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్ తెలిపారు. పీహెచ్‌సీలో డాక్టర్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందడం లేదని, అడిగితే దురుసుగా ప్రవర్తిస్తున్నదని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అవగాహన ఉండాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 23 : ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అధికారులు, ఇన్‌చార్జిలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలుపై అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యాలను వేర్వేరు కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణకు మండల, జిల్లా అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడవకుండా ఎత్తైన ప్రాంతాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం సన్న, దొడ్డు రకాలను గుర్తించడం, తదితర జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనుక శేఖర్, డీఆర్‌డీవో అవినాష్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, తూనికల కొలతలు శాఖ అధికారి శ్రీలత పాల్గొన్నారు. అలాగే, జిల్లా కేంద్రంలోని అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్‌లో 172 సీట్లు భర్తీ చేయడానికి గురువారం నిర్వహించనున్న అవగాహన సదస్సు ఏర్పాట్లను ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జుమ్లా నాయక్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను భూపాలపల్లిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం అడ్మిషన్లు జరుగుతున్నాయని, దీనిపై నిర్వహించే అవగాహన సదస్సును యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా, సమగ్ర కుటుంబ సమాచార సేకరణపై ఉమ్మడి జిల్లాల పరిధిలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా నుంచి కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ సమగ్ర సర్వే ప్రక్రియపై బీసీ సంక్షేమ అధికారి కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నవంబర్ 2న ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనేలా ప్రజా ప్రతినిధులకు, మేధావులు, వివిధ కుల సంఘాల నాయకులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సర్వే డిసెంబర్ 19 వరకు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

యూహెచ్‌సీ, అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

కృష్ణ కాలనీ : భూపాలపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు హనుమాన్‌నగర్‌లోని 2వ అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని గమనించిన కలెక్టర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో మధుసూదన్‌ను ఆదేశించారు. యూహెచ్‌సీలోని వైద్యాధికారి డాక్టర్ నిహారిక, స్టాఫ్ నర్సు సంధ్యారాణి, ఫార్మాసిస్టు చైతన్య, సహాయక సిబ్బందితో పాటు ఓపీ ఏఎన్ఎంకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే, హనుమాన్ నగర్‌లోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర నిర్వహణ బాగుండడంతో అంగన్‌వాడీ టీచర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు అంగన్ వాడీ సిబ్బంది తమ సమస్యలను తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి మాజీ జడ్పీటీసీ పరామర్శ

పరామర్శిస్తున్న గొర్రె సాగర్, అల్లం రవీందర్

చిట్యాల, అక్టోబర్ 23 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలను మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ బుధవారం పరామర్శించారు. ముచినిపర్తి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఇంగిలి నర్సింగరావు తండ్రి ఇంగిలి లాలయ్య సంవత్సరికంలో పాల్గొన్నారు. అలాగే, అదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ పసరగొండ రమేశ్, మండల కేంద్రానికి చెందిన ముత్యాల నర్సయ్య, చైన్ పాక గ్రామానికి చెందిన గుర్రం రాహుల్ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలను ఓదార్చారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు పిట్ట సురేశ్, ఏరుకొండ రాజేందర్ గౌడ్, బానోత్ శ్రీను నాయక్, దామెర రాజు, నోముల నాగరాజు, వలబోజు నరేశ్, గుండకారి రాజు, సాంబయ్య ఉన్నారు.

విద్యుదాఘాతంతో వృద్ధురాలికి గాయాలు

ములుగురూరల్, అక్టోబర్ 23 : విద్యుదాఘాతంతో వృద్ధురాలికి గాయాలైన ఘటన ములుగు మండలం దేవగిరిపట్నంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కేలోత్ సోమిడి మిర్చి పంటకు నీరు పెట్టడానికి వ్యవసాయ బోరు బావి వద్దకు వెళ్లింది. మోటర్ వేస్తున్న క్రమంలో కరెంటు షాక్ కొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన సోమిడిని స్థానికులు గమనించి ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి..

గణపురం : మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు పల్లె అశోక్ బుధవారం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి, తీవ్ర గాయాలపాలయ్యాడు. రోజువారీ వృత్తిలో భాగంగా అశోక్ నగరంపల్లి శివారు లంబడి తండాలో తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారడంతో కిందపడ్డాడు. దీంతో అతడి నడుము, తల, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి గీత కార్మికులు చికిత్స కోసం భూపాలపల్లి జిల్లా ప్రధాన దవాఖానకు తరలించారు.

గాంధీనగర్‌లో సీసీ కెమెరాల మానిటర్ చోరీ

గణపురం, అక్టోబర్ 23 : మండలంలోని గాంధీనగర్‌లో సీసీ కెమెరాలకు ఉపయోగించే 45 ఇంచుల మానిటర్ మంగళవారం రాత్రి చోరీకి గురైంది. పంచాయతీ కార్యదర్శి రాకేశ్ కథనం ప్రకారం.. గ్రామంలో 15 రోజుల క్రితం పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దీనికి కావాలసిన మానిటర్‌ను పంచాయతీ కార్యాలయంలో పెట్టారు. అయితే, కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆఫీస్ తాళాలు పగలగొట్టి మానిటర్‌ను ఎత్తుకెళ్లారు. ఈ మేరు బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

గోదావరిలో మునిగి బర్రె మృతి

మహాదేవపూర్, అక్టోబర్ 23 : మండలంలోని బెగ్లూర్ గ్రామ సమీపంలో గోదావరి నదిలో మునిగి ఓ పాడి గేదె బుధవారం మృతి చెందింది. గ్రామానికి చెందిన చిరుగు ధర్మయ్య పాడి గేదె మంగళవారం మేత కోసం వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం వెతకగా గ్రామ సమీపంలోని గోదావరి నదిలో మృతిచెంది కనిపించింది. బర్రె సుమారు 1.20లక్షల విలువ ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎంఈవో వెంకటేశ్వరరావు

రాష్ట్రస్థాయి పోటీలకు నాగారం స్కూల్ విద్యార్థులు

వాజేడు, అక్టోబర్ 23 : మండలంలోని నాగారం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల ములుగులో నిర్వహించిన కళోత్సవంలో థియేటర్ అంశం రెండు విభాగాల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు విద్యార్థులకు బుధవారం ఎంఈవో తేజవత్ వెంకటేశ్వరరావు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇంగ్లిషు డ్రామాలో కే మోహన్ తేజ, రాహుల్, రిషి, మహేశ్, లోకేశ్, సోలో అంశంలో కౌశిక్ ప్రతిభ చూపారు. కార్యక్రమంలో హెచ్ఎం సోయం ఆనందరావు, ఉపాధ్యాయులు పోరిక స్వరూప్‌సింగ్, మల్లయ్య, ఆనంద్, రవికుమార్, శ్రీకాంత్, ప్రభాకర్, తెల్లం రాజ్యలక్ష్మి, రాజేశ్, శ్రీరంగం వస్య పాల్గొన్నారు.

నల్లగుంట సమస్యల పరిష్కారానికి కృషి

వెంకటాపూర్, అక్టోబర్ 23 : మండలంలోని నల్లగుంట గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మలుగు సీఐ శంకర్ అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్సీ ఆదేశాల మేరకు ఎస్సై జక్కుల సతీశ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి ధాన్యం సేకరణలో జాగ్రత్తలు తీసుకోవాలి

ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, అక్టోబర్ 23 : వానకాలం వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ క్వింటా ఏ గేడ్‌కు రూ.2320, సాధారణ రకానికి రూ.2300 మద్దతు ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో పాటు సన్న రకానికి అదనంగా రూ.500 చెల్లించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, 162 సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. కేంద్రాల వద్ద రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే రైతులు కంట్రోల్ రూమ్ 9347416178 నంబర్‌ను ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావు, జిల్లా కోపరేటివ్ అధికారి సర్దార్‌సింగ్, డీసీఎస్‌వో షాపైజుల్ హుస్సేనీ, డీఎంసీఎస్ రాంపతి, ఎఫ్‌సీఐ డివిజన్ మేనేజర్ ప్రకాశ్‌వర్మ, జిల్లా వ్యవసాయ అధికారి సురేశ్‌కుమార్, ఎంవీఐ కిశోర్‌బాబు, ఎల్‌డీఎం జయప్రకాశ్, జిల్లా రైస్ మిల్లర్ల అసోషియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, తహసీల్దార్లు, ఐకేపీ, జీసీసీ లీగల్ మెట్రాలజీ కార్మిక శాఖ, రవాణా శాఖ, రైస్ మిల్లర్స్ ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. కాగా, కలెక్టర్ దివాకరను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఆయన వెంట అసోషియేషన్ గౌవర అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహోదరిరెడ్డి, కోశాధికారి ఎనగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, అక్కల ఘోత్తం, సంయుక్త కార్యదర్శి భద్రయ్య, ఈసీ బాడీ మెంబర్ లక్ష్మీనారాయణ, బాయిల్డ్ మిల్లర్స్ శ్రావణ్‌కుమార్, అనిల్‌కుమార్ ఉన్నారు. అలాగే, టీఎన్‌జీవో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు ఆధ్వర్యంలో కలెక్టర్‌ను అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు ఎనగందుల సునీత, అంగన్‌వాడీలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న క్రెచ్ సెంటర్ల బాధ్యతలు అంగన్‌వాడీ టీచర్లకు అప్పగించవద్దని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ జిల్లా కన్వీనర్ రేగూరి సరోజ, కార్యదర్శి భాగ్య, కోశాధికారి దేవిక, సుభద్ర, టీఎన్‌జీవోల వైస్ ప్రెసిడెంట్ గడ్డం రమ ఉన్నారు. కాగా, సమగ్ర కుటుంబ సమాచార సేకరణపై ఉమ్మడి జిల్లాల పరిధిలోని కలెక్టర్లతో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు కలెక్టరేట్ కార్యాలయం నుంచి కలెక్టర్ టీఎస్. దివాకర పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గురువారం అన్ని కులాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమశాఖ అధికారిని ఆదేశించారు. నవంబర్ 2న హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనేలా అందరికీ సమాచారం ఇవ్వాలని సూచించారు. సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

మోడల్ స్కూల్‌కు నిధులు కేటాయిస్తా : ఎమ్మెల్యే గండ్ర

గణపురం, అక్టోబర్ 23 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మౌలిక వసతులకు నిధులు కేటాయిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మోడల్(ఆదర్శ) పాఠశాల, కళాశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదివి, మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కన్నెబోయిన కుమార్ యాదవ్, రేపాక రాజేందర్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు, నాయకులు విడిదినేని అశోక్ , చోటే మియా, మోటపోతుల శివశంకర్ గౌడ్ వడ్లకొండ నారాయణ గౌడ్, మార్నేని ఉపేందర్‌రావు, సుంకరి సుధాకర్‌రెడ్డి, కటుకూరి శ్రీనివాస్, ఓరుగంటి కృష్ణ, మాదాసు అర్జున్, మార్క కుమార్, దోమల రాజయ్య, మసూద్ పాషా శంకర్ పాల్గొన్నారు. కాగా, మండల కేంద్రంలో యువత ఆటలు ఆడేందుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు పలువురు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సాయిశివ దశరథం నరేందర్, ముజ్జు పాల్గొన్నారు.

గణపురం : విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను కలిసిన మిషన్ భగీరథ ఏఈఈలు

భూపాలపల్లి రూరల్ : కొత్తగా మిషన్ భగీరథలో ఏఈఈలుగా విధుల్లో చేరిన తోట రమేశ్, శ్రావణ్ కుమార్, శ్రీమాన్ నాయక్, మందల గీత, బుగ్గ వెన్నెల బుధవారం రాత్రి మంజూర్ నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు బొకే అందించి, శాలువా కప్పి సన్మానించారు.

ఉన్నత విలువలు పెంచుకోవాలి

కాటారం, అక్టోబర్ 23 : విద్యార్థులు ఉన్నత విలువలు పెంచుకోవాలని జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఒంటేరు చంద్రశేఖర్ సూచించారు. మండలంలోని దేవరాంపల్లి హైస్కూల్ ప్రాథమిక పాఠశాల, ధన్వాడ హైస్కూల్, ఆదర్శ విద్యాలయంలో ఎస్ఏ-1 పరీక్షల తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 2న జవాబు పత్రాలను మూల్యంకనం చేయాలన్నారు. 5న విద్యార్థుల మార్కులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలనీ, 16న పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఏర్పాటు చేసి ప్రోగ్రెస్ కార్డు ఇవ్వాలని హెచ్ ఎంలకు సూచించారు. ఆయన వెంట ఎంఈవో శ్రీదేవి, డీసీబీ అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గద్దల సుదర్శన్, ఉపాధ్యాయులు గడ్డం లక్ష్మయ్య ఉన్నారు.

జడ్పీ సీఈవో అభివృద్ధి పనుల పర్యవేక్షణ

టేకుమట్ల, అక్టోబర్ 23 : టేకుమట్లలో15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను జడ్పీ సీఈవో విజయలక్ష్మి బుధవారం పర్యవేక్షించారు. పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌లో పిల్లలకు వేసే టీకాలను పరిశీలించి, ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగిరథ ఏఈ హరీశ్‌కు సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీవో సురేశ్‌కు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనిత, ఏపీవో మాధవి పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనాలను రక్షించాలి

వాజేడు, అక్టోబర్ 23 : మండలంలోని పల్లె ప్రకృతి వనాలను రక్షించాలని ఎంపీవో శ్రీకాంత్ నాయుడు సూచించారు. మండల కేంద్రంలో బుధవారం గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ టీఏ, ఎఫ్ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎంపీడీవో విజయ, ఈజీఎస్ ఏపీవో సత్యేంద్రకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శైలజ, టీఏ సర్వేశ్వర్‌రావు, కార్యదర్శులు అశోక్, సరిత, ప్రసాద్, కార్తీక్, అనిల్, రవీందర్, ఎఫ్ఏలు గొంది రాంబాబు, తాటి రవి, అబ్బు శ్రీను, గాంధీ పాల్గొన్నారు.

టీజీ జెన్‌కో డైరెక్టర్‌ను కలిసిన టీఆర్‌వీకేఎస్ నాయకులు

గణపురం, అక్టోబర్ 23 : మండలంలోని చెల్పూర్ కేటీపీపీ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్-58(రికగ్నైజ్డ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేశ్, కేటీపీపీ జెన్‌కో కంపెనీ అధ్యక్షుడు ఎలకంటి రఘోత్తమ్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్‌సౌదాలో టీజీ జెన్‌కో డైరెక్టర్(హెచ్ఆర్) అజయ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందజేసి శాలువాతో సన్మానించారు. టీజీ జెన్‌కో వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీలు ఏవీ శ్రీనివాస్, తంతరపల్లి కృష్ణ, జే శ్రీనివాస్, రాఘవేందర్ రెడ్డి, బీటీపీఎస్ రీజినల్ కార్యదర్శి సంతోష్‌రెడ్డి, కేటీపీఎస్ 5,6 దశల రీజినల్ కోశాధికారి పప్పు విజయ్ శంకర్, ఆర్టీఎస్ బీ రీజినల్ కార్యదర్శి సారయ్య, టీఆర్‌వీకేఎస్ రీజినల్ నాయకులు నవీన్ వర్మ, మహేందర్, రమణ, దినేశ్, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

ఓసీ-3 ఎదుట గుర్రంపేట ఎస్సీ కాలనీవాసుల ధర్నా

గణపురం, అక్టోబర్ 23: మండలంలోని సింగరేణి ఓసీ-3 బాంబు బ్లాస్టింగ్ వల్ల తమ ఇండ్లు పూర్తిగా ధ్వంసమవుతున్నాయని. అందులో నుంచి వచ్చే దుమ్ము ధూళి వల్ల అనారోగ్య పాలవుతున్నామని తమ ఎస్సీ కాలనీని తరలించి, పునరావాస ప్యాకేజీ అందించాలని బుధవారం గుర్రంపేట ఎస్సీ కాలనీవాసులు ఓసీ-3 వద్ద టెంట్ వేసుకొని ధర్నా చేశారు. ఎస్సీ కాలనీకి ఆనుకొని ఓసీ-3 ప్రాజెక్టు పనులు నడుస్తున్నాయని, తమ కాలనీ భూములు తీసుకుంటామని అధికారులు చెప్పినా ఎలాంటి సర్వే జరుగడం లేదన్నారు. తమ సమస్యను కలెక్టర్‌కు మొరపెట్టుకున్నా సింగరేణి అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. సాయంత్రం బాంబు బ్లాస్టింగ్ వల్ల భారీ శబ్దాలతో నరకయాతన అనుభవిస్తున్నామన్నారు. కాగా, ఓసీ-3 ఎదుట తాము ధర్నా చేస్తుంటే సింగరేణి అధికారులు మీ భూముల్లో ధర్నా చేసుకోవాలని హెచ్చరించినట్లు తెలిపారు. దీంతో తమ భూముల వద్ద టెంట్ వేసుకొని ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా వల్ల రెండు రోజులుగా బాంబు బ్లాస్టింగులు నిలిపివేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి ఎస్సీ కాలనీని సర్వే చేసి, తమకు పునరావాస ప్యాకేజీ అందించాలని కోరారు. భూ నిర్వాసితులు దూడపాక శంకర్, వేణు, రత్నం, శీను, మిడిదొడ్డి శ్రీను, జేరిపోతుల భిక్షపతి, దూరపాక ఉపేందర్, విజయ్ కుమార్, సరోజన, శారద, స్వాతి, ప్రమీల, పద్మ, భాస్కర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఎస్సీకాలనీ వాసులు

విద్యుత్‌పై రైతులకు అవగాహన

ములుగురూరల్, అక్టోబర్ 23 : మలంపల్లి గ్రామంలోని రైతులకు బుధవారం పంట పొలాల్లో విద్యుత్ వినియోగంపై అధికారులు అవగాహన కల్పించారు. రైతులకు ఓవర్ లోడ్ కింద 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు రక్షణ సూచన, కెపాసిటర్ల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఈ వేణుగోపాల్, లైన్‌ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి, లైన్‌మన్ జాఫర్ పాషా, ఏఎల్